RNI-TELTEL/2017/72695

# శుభ తెలంగాణ

13 డిసెంబర్ 2022

మంగళవారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :284

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.


## రూ.2 వేలనోట్లు రద్దు చేయండి



**హైదరాబాద్ :** దేశంలో రూ. 2 వేల నోట్లను దశలవారీగా రద్దు చేయాలని బీజేపీ ఎంపీ సుశీల్ కుమార్ మోడీ రాజ్యసభలో డిమాండ్ చేశారు. వీటిని బ్యాంకుల్లో మార్చుకునేందుకు ప్రజలకు రెండేళ్ల గడువు ఇవ్వాలని కేంద్రప్రభుత్వాన్ని కోరారు. రాజ్యసభ జీరో అవర్ లో ఎంపీ ఈ ప్రస్తావనను లేవనెత్తారు. దేశంలోని చాలా ఏటీఎంలలో 2 వేల రూపాయల నోట్లు ఖాళీ అయ్యాయని, ఆర్‌బీఐ కూడా 2 వేల రూపాయల కరెన్సీ నోట్ల ముద్రణను నిలిపివేసిందన్నారు. త్వరలో

-మిగతా 2లో

## అవ్వ మాటలకు కన్నీళ్లు పెట్టుకున్న బండి సంజయ్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** పాదయాత్ర వేళ ఓ ముసలవ్వ చూపిన అభిమానాన్ని చూసి తెలంగాణ బీజేపీ చీఫ్? బండి సంజయ్? ఉద్వేగానికి లోనయ్యారు. జగిత్యాల జిల్లా మల్యాల మండలం రాజారం గ్రామంలో పాదయాత్ర చేస్తున్న బండి సంజయ్ ని చూసి.. 'నా దగ్గరికి రా బిడ్డా' అని ఓ ముసలవ్వ పిలిచింది. ఆమె బండి సంజయ్ ని చూసి ప్రేమతో హత్తుకొని.. నుదుటిపై ముద్దుపెట్టి ఆశీర్వదించింది. "బిడ్డా... నువ్వు పాదయాత్ర చేస్తాన్నవ్?.. టైం కు తింటాన్నవా...? లేదా..? టైం కు తిను బిడ్డా...ఇక మేమంటే ముసలోళ్లం... చావుకు దగ్గరగా ఉన్నోళ్ళం.. ప్రజలకు మంచి చేయాలని తిరుగుతున్న నువ్వు చాలా గొప్పోడివి బిడ్డా... నా ఆయుష్షు కూడా పోసుకుని సల్లగా బతుకు బిడ్డా.."అని

-మిగతా 2లో

## డిగ్రీ పరీక్ష విధానంలో సమూల మార్పులు..

### ఉన్నత విద్యామండలి నిర్ణయం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** డిగ్రీ పరీక్ష విధానంలో సమూల మార్పులు చేయాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. మూస పద్ధతికి స్వస్తి పలికి.. ఎగ్జామినేషన్, ఎవాల్యుయేషన్?, అసెస్మెంట్ లలో మార్పులు చేయాలని నిర్ణయం తీసుకుంది. కొత్త విధానం రూప కల్పన బాధ్యతలను ISBకి అప్పగించింది. ఈ మేరకు ఇవాళ ISB, యూనివర్సిటీల వీసీలతో ఉన్నత విద్యామండలి

-మిగతా 2లో

# కళ్ల నుంచి నీళ్లు కాదు.. నిప్పులు వస్తాయి

### ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితపై సీబీఐ విచారణ

### స్పందించిన కవిత

### ప్రజాస్వామ్యాన్ని బీజేపీ అపహాస్యం చేస్తోందని విమర్శలు

### బీజేపీ 8 ప్రభుత్వాలను కూల్చివేసిందని ఆరోపణ



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిప్పులు చెరిగారు. తెలంగాణ ఆడపిల్లల కళ్ల నుంచి నీళ్లు రావు.. నిప్పులు వస్తాయని తేల్చిచెప్పారు. వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు.. ముందుకు వెళ్లాలి. తెలంగాణ ఉద్యమం తరహాలో కొత్త ఉద్యమాన్ని ప్రారంభిద్దామని తెలంగాణ జాగృతి కార్యకర్తలకు కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ జాగృతి సంస్థ ఆధ్వర్యంలో ముషీరాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత పాల్గొని ప్రసంగించారు.

**రెస్ట్ తీసుకునేది లేదు.. రిలాక్స్ అయ్యేది లేదు..**

కేంద్రానికి వ్యతిరేకంగా మాట్లాడితే ఏజెన్సీలతో దాడులు చేస్తున్నారు అని కవిత పేర్కొన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ దాకా దాడులు చేస్తున్నారు. దాడులకు భయపడేది లేదు. మన సమయాన్ని వృధా చేస్తున్నారు.. మనకు మిగిలిన సమయంలో డబుల్, ట్రిపుల్ పని చేయాలి కానీ వెనక్కి తగ్గొద్దు. తెలంగాణ ఆడపిల్లల కళ్ల నుంచి నీళ్లు రావు.. నిప్పులు వస్తాయి. వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు.. ముందుకు వెళ్లాలి. ప్రజల శక్తి, వారి ప్రేమ ఏంటో తెలిసిన వాళ్లం మనం. ప్రజలను ఒక శక్తిగా మలిచినటువంటి వాళ్లం. ప్రతి చోట మన కార్యక్రమాలను అమలు చేయాలి. రెస్ట్ తీసుకునేది లేదు.. రిలాక్స్ అయ్యేది లేదు.. భారతదేశం ఒక మంచి దేశంగా ఉన్నటువంటి దేశం అనేక ఇండెక్సుల్లో కిందకు పడిపోయింది. ఇటువంటి దుస్థితిని ఈ ప్రభుత్వం తీసుకొచ్చింది. ఎన్నికలకు ఇంకా ఏడాదిన్నర సమయం ఉంది. ఈ లోపు మన సత్తా చూపిద్దాం అని కవిత పేర్కొన్నారు. మన భాష, పండుగల మీద జరుగుతున్న వివక్షను

-మిగతా 2లో

## ఢిల్లీలోని బీఆర్ఎస్ ఆఫీసులో నేడు యాగాలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఢిల్లీలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నేడు, రేపు యాగాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దీనికోసం యాగశాల నిర్మాణం కూడా పూర్తయింది. యాగశాలలో 3 హెూమ గుండాలు ఏర్పాటు చేశారు. నేడు (మంగళవారం) ఉదయం 9 గంటలకు

-మిగతా 2లో

## హెచ్ఐసీసీలో టై గ్లోబల్ సమ్మిట్ ను ప్రారంభించిన కేటీఆర్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ రాష్ట్రం ఎనిమిదిన్నరేళ్లలో ఎన్నో అద్భుతాలు సాధించిందని మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రైవేట్ రాకెట్ స్పేస్‌లోకి పంపిన అంకురం స్కై రూట్ టీ హబ్‌కి చెందినదే అని చెప్పారు. హైటెక్ సిటీ హెచ్ఐసీసీలో టై గ్లోబల్ సమ్మిట్‌ను ప్రారంభించిన

-మిగతా 2లో

## ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన వైఎస్ షర్మిల



- జూబ్లీహిల్స్ అపోలో నుంచి లోటస్ పాండ్ లోని ఇంటికి వెళ్లిన షర్మిల
- ప్రజా ప్రస్థానం యాత్రకు అనుమతి ఇవ్వాలంటూ ఆమె చేసిన దీక్షను భగ్నం చేసిన పోలీసులు
- రెండు రోజులు ఆసుపత్రిలో ఉన్న షర్మిల

-మిగతా 2లో

## మోడీ అండతో ఆదానీ, అంబానీలు లక్షల కోట్లు సంపాదించిన్రు



**హైదరాబాద్ (శుభ తెలంగాణ):** బీజేపీని ఓడించేందుకే మునుగోడులో టీఆర్ఎస్ కు మద్దతిచ్చామని సీపీఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పనులు కూడా చాలా ఉన్నాయన్నారు. ఇచ్చిన

-మిగతా 2లో

# నేను శూద్రుడ్ని నాకు స్వచ్ఛమైన హిందీ రాదు...

### నిర్మల గారు బ్రాహ్మణవాది, మంచి హిందీ మాట్లాడతారు: రేవంత్ రెడ్డి



- లోక్ సభలో రేవంత్ సంచలన వ్యాఖ్యలు
- నిర్మల, రేవంత్ మధ్య వాదోపవాదాలు
- నిర్మల వ్యాఖ్యలకు దీటుగా బదులిచ్చిన రేవంత్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలం గాణ పీసీసీ చీఫ్, కాంగ్రెస్ ఎంపీ రేవంత్ రెడ్డి పార్లమెం టులో సంచలన వ్యాఖ్యలు చేశా రు. తాను శూద్రుడ్ని అని, తన కు స్వచ్ఛమైన హిందీ రాదని, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారా మన్ బ్రాహ్మణవాది అని ఆమెకు స్వచ్ఛమైన హిందీ వచ్చని పేర్కొన్నారు. అసలేం జరిగిం దంటే... అమెరికా డాలర్ తో పోల్చితే మన రూపాయి అంతకంతకు పడిపోతోందని, దీనిపై కేంద్రం ఏం చర్యలు తీసుకుంటోందని లోక్ సభలో రేవంత్ రెడ్డి నిలదీశారు. అందుకు నిర్మల సీతారామన్ స్పందిస్తూ, దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుంటే కొందరికి అసూయ కలుగుతోందని,

-మిగతా 2లో

## భారత్-చైనా సరిహద్దుల్లో మళ్లీ రాజుకున్న ఘర్షణలు...



- ఈ నెల 9న ఘటన
- వాస్తవాధీన రేఖ దాటేందుకు చైనా దళాల యత్నం
- సమర్థంగా అడ్డుకున్న భారత బలగాలు
- అరుణాచల్ ప్రదేశ్ లోని తవాంగ్ సెక్టార్లో ఘటన

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రెండేళ్ల కిందట గల్వాన్ లోయలో చైనా బలగాల దురాక్రమణను భారత బలగాలు అడ్డుకునే క్రమంలో జరిగిన ఘర్షణ దేశ చరిత్రలో విషాదకర ఉదంతంగా మిగిలిపోతుంది. ఈ ఘర్షణల్లో నాడు 20 మంది భారత జవాన్లు వీరమరణం పొందారు. చైనా వైపున కూడా 45 మంది వరకు సైనికులు హతులైనట్టు వార్తలొచ్చాయి. కాగా, భారత్-చైనా సరిహద్దుల్లో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వాస్తవాధీన రేఖ దాటేందుకు చైనా దళాలు యత్నించగా, భారత సైనికులు సమర్థంగా అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఘర్షణలు రాజుకున్నాయి. ఈ ఘటనలో భారత్, చైనా సైనికులు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ఘటన డిసెంబరు 9న అరుణాచల్

-మిగతా 2లో

## మైత్రి మూవీ మేకర్స్‌పై ఐటీ దాడులు

- ఉదయం నుంచి కొనసాగుతున్న సోదాలు
- సంక్రాంతికి చిరు, బాలయ్య సినిమాలను విడుదల చేస్తున్న మైత్రి
- ఐటీ దాడులతో ఉలిక్కిపడ్డ టాలీవుడ్




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థ మై త్రి మూవీ మేకర్స్ కు చెందిన కార్యాలయాల్లో ఈ ఉదయం నుంచి ఐటీ సోదాలు జరుగుతున్నాయి.

-మిగతా 2లో

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
మంగళవారం | మేడ్చల్
13 డిసెంబర్ 2022
www.subhatelangana.in



## విద్యా బుద్ధులతోనే ఉన్నత శిఖరాలు

**మునిపల్లి,** విద్యా బుద్ధులతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని అల్లాపూర్ గ్రామ ప్రధానోపాధ్యాయులు నీలి లక్ష్మణ్ అన్నారు. నీలి లక్ష్మణ్ తండ్రి వెంకటేశం పుట్టినరోజు సందర్భంగా వీరి జ్ఞాపకార్థం మునిపల్లి మండలంలోని అల్లాపూర్ పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భగా మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని, విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు. నీలి వెంకటేశం ఆశీర్వచనాలు ఎల్లప్పుడూ ఉండాలని, ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ ప్రజలకు, యువకులకు, మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విబాలాపురం శివారులో దారుణం

సూర్యాపేట జిల్లా మోతె మండలం విబాలాపురం శివారులో దారుణం జరిగింది. తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకుందన్న అనుమానంతో వీడియో తీస్తూ పంది నరేష్(26) అనే వ్యక్తిని పడిశాల శంకర్ దారుణంగా తాడుతో హత్య చేశాడు.మద్యం తాపించి తాడుతో హత్య చేసిన శంకర్ ఆటోతో సహా మృతదేహాన్ని కాలువలు పడేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించాడు.

మోతె పోలీసులు దర్యాప్తులో ఈ కేసును చేధించారు. కోదాడ డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి వివరాలు వెల్లడించారు.

## ఆర్టీసీ బస్సులో మంటలు

**కోదాడ,** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని శ్రీనివాస థియోటర్ దగ్గర బిహెచ్ఇఎల్ డిపో కి చెందిన టిఎస్ 08 జడ్ 0028 నెంబర్ గల టిఎస్ఆర్టీసీ బస్సులో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ బస్సులో ఉన్న ప్రయాణికులను కిందకు దింపి మంటలను అదుపులోకి తెచ్చారు. డ్రైవర్ ముందుగా అప్రమత్తం కావడంతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.

## అనంతగిరి సమీపంలో రోడ్డు ప్రమాదం

- ఇద్దరు మృతి, పలువురికి తీవ్రగాయాలు
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సహాయక చర్యలు

**కోదాడ,** అనంతగిరి మండలము వెంకట్రాపురంలో బంధువుల పుట్టిన రోజు కార్యక్రమంలో పాల్గొని తిరుగు ప్రయాణంలో ఉన్న వారు ప్రమాదం బారిన పడ్డారు. క్షతగాత్రులను తన వాహనాలపై కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి ఎమ్మెల్యే బొల్లం యాదవ్ సహకరించారు. అనంతగిరి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని కోదాడకు వెళ్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కి అనంతగిరి టు కోదాడ రహదారిలో అనురాగ్ కాలేజ్ సమీపంలో ఆటో రోడ్డు ప్రమాదానికి గురై, ప్రయాణికులు ప్రాణాపాయ స్థితిలో కనిపించారు. వెంటనే ఎమ్మెల్యే తన కాన్వాయ్ ని ఆపి సహాయక చర్యలు చేపట్టారు. తన సహాయక సిబ్బంది, అక్కడకు చేరిన మరికొందరి సహాయంతో గాయపడిన వారిని వెంటనే తన వాహనంలో కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యాధికారులకు ఫోన్ చేసి, ఆ క్షతగాత్రులకు తక్షణమే మంచి వైద్యం అందించాలని ఆదేశించారు. ఆ క్షతగాత్రులు ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం జిల్లాపెల్లి గ్రామానికి చెందిన గుర్తించారు. కొంతమంది క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం సూర్యాపేట జిల్లా వైద్యశాలకు అంబులెన్స్ ద్వారా పంపించారు. అక్కడి హాస్పటల్ సూపర్డెంట్, వైద్యాధికారులకు ఫోన్ చేసి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఔదార్యాన్ని అక్కడున్న వాళ్లంతా అభినందించారు. మృతులు దువ్వ రేణుక, దువ్వా రమేష్ ఇద్దరూ కూడా భార్యాభర్తలు అవ్వడం బాధాకర విషయం.

## డిగ్రీ పరీక్ష విధానంలో సమూల మార్పులు..

-మొదటి పేజి తరువాయి

సమావేశమైంది. ప్రస్తుత పద్ధతులు, తీసుకురావాల్సిన మార్పులపై చర్చించారు. పరీక్ష విధానంలో మార్పులు విద్యార్థి హితంగా ఉండాలని నిర్ణయించారు.
కాలేజీల్లో వసతులు పెంచాలని ఉన్నత విద్యామండలి అభిప్రాయం వ్యక్తం చేసింది. ఏప్రిల్ 30లోపు రిపోర్టు ఇవ్వాలని %ఖూదీ%కి ఆదేశాలు ఇచ్చింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి మార్పులు అమలు చేయాలని చెప్పింది. పెన్ అండ్ పేపర్ విధానానికి ప్రాధాన్యత తగ్గించాలని చెప్పింది. విద్యార్థికి ఉద్యోగం వచ్చే విధంగా.. ఎంపవర్ మెంట్ సాధించే విధంగా పరీక్షా విధానం ఉండాలని నిర్ణయించింది. డిగ్రీ సిలబస్ మార్చి.. లాంగ్వేజ్?లలోనూ ప్రాక్టికల్స్ పెట్టాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది.

## ఢిల్లీలోని బీఆర్ఎస్ ఆఫీసులో నేడు యాగాలు

-మొదటి పేజి తరువాయి

గణపతి పూజ, పుణ్యాహ వాచనం, యాగశాల సంస్కారం, యాగశాల ప్రవేశం, చండీ పారాయణాలు, మూల మంత్ర జపాలు జరగనున్నాయి. (బుధవారం) నవ చండీ హెూమం, రాజశ్యామల హెూమం, ఇతర పూజా కార్యక్రమాలు, పూర్ణాహుతి నిర్వహించనున్నారు. శృంగేరి పీఠం గోపికృష్ణ శర్మ, ఫణి శశాంక శర్మ ఆధ్వర్యంలో యాగాలు జరగనున్నాయి. దైవ కృప , బీఆర్ఎస్ విజయం, దేశం సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో ఈ యాగాన్ని కేసీఆర్? నిర్వహిస్తున్నారు. 12 మంది రుత్వికుల ఆధ్వర్యంలో ఈ యాగాలు జరుగుతాయి.

## అవ్వ మాటలకు కన్నీళ్లు పెట్టుకున్న బండి సంజయ్

-మొదటి పేజి తరువాయి

బండి సంజయ్ ని ఆ అవ్వ దీవించింది. తనపై అవ్వ చూపించిన ప్రేమకు ఉద్వేగానికి లోనైన బండి సంజయ్? ఆనందభాష్పాలు రాల్చారు. “అవ్వా... నీ దీవెనలతో ప్రజలకు మరింత సేవ చేస్తా.. నీకు మాటిస్తున్న అవ్వా”అని చెప్పి, పాదయాత్రలో బండి సంజయ్? ముందుకు సాగారు. కాగా, 15వ రోజు (సోమవారం) 18 కిలో మీటర్ల మేర కొనసాగిన బండి సంజయ్ పాదయాత్ర.. మల్యాల మండలం కొండగట్టు శివారులోని నైట్ క్యాంప్ కు చేరుకోవడంతో ముగిసింది.

## రూ.2 వేలనోట్లు రద్దు చేయండి

-మొదటి పేజి తరువాయి

ఈ నోట్లను రద్దు చేస్తారన్న ప్రచారం జరుగుతోందని.. దీనిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సి ఉందని పేర్కొన్నారు. 500, 1000 రూపాయల నోటును రద్దు చేసి 2 వేల రూపాయల నోటును చలామణిలోకి తేవడంలో అర్థమే లేదని సుశీల్ కుమార్ అభిప్రాయపడ్డారు . 2 వేల రూపాయల నోట్లను నిల్వ ఉంచడంతో డ్రగ్స్, మనీలాండరింగ్ వంటి అక్రమ వ్యాపారాల్లో తరచుగా ఉపయోగిస్తున్నారని ఆయన ఆరోపించారు. నల్లధనానికి 2 వేల నోటు పర్యాయపదంగా మారిందన్నారు. కాబట్టి దీనిని కేంద్రప్రభుత్వం దశలవారీగా రద్దు చేయాలని సుశీల్ కుమార్ మోడీ కోరారు.

# కళ్ల నుంచి నీళ్లు కాదు.. నిప్పులు వస్తాయి

-మొదటి పేజి తరువాయి

ఉద్యమంలో భాగంగా ప్రజలకు వివరించాం. ఆనాడు బతుకమ్మ ఎత్తుకోవాలంటే సిగ్గుపడేవారు. ఇప్పుడు బతుకమ్మ పండుగ అంటే సంతోషంగా జరుపుకుంటున్నారు. అనేక మంది యువకులు, కళాకారులు పాల్గొంటున్నారు. స్కూల్ పాఠ్యాంశాల్లో బతుకమ్మ చేరింది. సంస్కృతి, సంప్రదాయాలకు చోటు లభించింది. రాష్ట్రం సాధించిన తర్వాత మన ఆకాంక్షలు నెరవేర్చుకున్నాం అని కవిత తెలిపారు.

**నిరాశ, నిస్పృహల్లో మేధావులు, కవులు, రచయితలు..**

ఇవాళ మళ్లీ ఒక సందర్భం వచ్చింది. యువతీయువకులు ఈ దేశం గురించి ఆలోచించాలి అని కవిత సూచించారు. తెలంగాణ కోసం గొంతెత్తాం. మన హక్కు అడిగాం. మన దేశంలో ఇవాళ ఎలాంటి పరిస్థితి ఉందనే విషయాన్ని తెలుసుకోవాలి. మన హక్కులను కోల్పోతున్నామన్న విషయం తెలియకుండా ఉన్నాం. మేధావులు మాట్లాడటం బంద్ చేసింద్రు. కవులు గళమెత్తడం మానేసింద్రు. రచయితలు పుస్తకాలు రాయడం మానేసింద్రు. అందరూ నిరాశ నిస్పృహల్లో ఉన్నారు. రచయితలు తమకు వచ్చిన అవార్డులను కేంద్రానికి విసిరికొట్టారు అని కవిత గుర్తు చేశారు

**దేశాన్ని జాగృతం చేయాలి..**

ఇవాళ తెలంగాణ జాగృతి నుంచి ప్రతి రాష్ట్రానికి వెళ్లి దేశ వ్యాప్తంగా అనేక అంశాలపట్ల జాగృతం చేయాలి. ఆ అవసరం కనబడుతుంది అని కవిత పేర్కొన్నారు. ప్రజాస్వామ్య యుతంగా ఎన్నోబోబడిన సర్కార్లను బీజేపీ ప్రభుత్వం కూల్చేస్తుంటే, పెద్ద పెద్ద పత్రికలు ప్రజలను తప్పుదోవ పట్టించే వార్తా కథనాలు రాస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని కేంద్రం అపహాస్యం చేస్తోంది. తెలంగాణలో చేసిందే దేశంలో చేయాలి. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడినప్పుడే.. ఆ సిస్టమ్ మనల్ని కాపాడుకుంటుందన్నారు. కేంద్రం తప్పులను దేశ ప్రజలకు వివరించి చెప్పాల్సిన అవసరం ఉంది. బీజేపీ తప్పులను ఎత్తి చూపితే దాడులు చేస్తున్నారు. మీడియాను అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాలపై దాడులు చేస్తున్నారు. ప్రజలకు నష్టం కలిగించే విధంగా కేంద్రం వ్యవహరిస్తోందని కవిత మండిపడ్డారు.

**మన చైతన్యాన్ని దేశ వ్యాప్తంగా రగిలించాలి..**

ప్రజాసమూహాన్ని చైతన్య పరచాలంటే భావజాల వ్యాప్తి అవసరం అని కవిత అన్నారు. సమీకరించు, బోధించు, పోరాడు అని అంబేద్కర్ చెప్పారు. ఇదే సిద్ధాంతాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమం సందర్భంలో అనేకసార్లు చెప్పారు. ఇవాళ ఆలోచించాల్సిన సమయం, సందర్భం వచ్చింది. దేశ వ్యాప్తంగా జరుగుతున్న అన్యాయాలను ఎదురించాలి. దేశ వ్యాప్తంగా అనేక రంగాల్లో నష్టపోతున్నాం. దళిత విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు బంద్ చేశారు. మన చైతన్యాన్ని దేశ వ్యాప్తంగా రగిలించాలి. ఆ శక్తి, సత్తా తెలంగాణ
జాగృతికి ఉంది. దేశ వ్యాప్తంగా మన కార్యాచరణను అమలు చేయాలి. దేశ వ్యాప్తంగా ప్రతి రాష్ట్రంలో ఉన్నటువంటి కవులను, కళాకారులను, రచయితలను, విద్యార్థులను, మహిళలను ఏకం చేస్తాం, రైతులు, కార్మికులతో మాట్లాడుతాం. అన్ని గ్రామాల్లో చర్చలు పెడుతాం. అలాంటి చారిత్రాత్మకం అవసరం ఉంది. తెలంగాణ జాగృతి ఒక ప్రబలమైన శక్తిగా ఉంది. ప్రతి గ్రామంలో కార్యకర్తలు, నాయకులు ఉన్నారు. 18 దేశాల్లో మన కమిటీలు పని చేస్తున్నాయి. ఒక్క పిలుపు ఇస్తే ప్రతి రాష్ట్రంలో మన శాఖ ఏర్పడే శక్తి ఉందని కవిత అన్నారు.

# హెచ్ఐసీసీలో టై గ్లోబల్ సమ్మిట్‌ను ప్రారంభించిన కేటీఆర్

-మొదటి పేజి తరువాయి

అనంతరం మాట్లాడిన ఆయన.. యువ, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు తెలంగాణ గమ్యస్థానం అని చెప్పారు. తెలంగాణలో 50 విభాగాల్లో 6500 అంకురాలు ఉన్నాయని అన్నారు. హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. ఇప్పటికే... ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద అడోబ్ క్యాంపస్ కోసం హైదరాబాద్‌ను ఎంచుకున్నారని.. అందును తాను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు
చెబుతున్నానని కేటీఆర్ అన్నారు. హైటెక్ సిటీ హెచ్ఐసీసీలో మూడు రోజుల పాటు ఈ టై గ్లోబల్ సమ్మిట్ జరగనుంది. ఈ సదస్సుకు అడోబ్ సిస్టమ్స్ సీఈవో శంతను నారాయెన్, గ్రీన్‌కో గ్రూపు ఎండీ, సీఈవో అనిల్ కుమార్‌లతోపాటు 2,500 మంది డెలిగేట్స్, 550కి పైగా టై చార్టర్ సభ్యులు హాజరయ్యారు. వీరితోపాటు 17 దేశాలకు చెందిన 150 అంతర్జాతీయ స్పీకర్లు, 200కి పైగా పెట్టుబడిదారులు కూడా పాల్గొన్నారు. ఏడోసారి జరుగుతున్న ఈ గ్లోబల్ సమ్మిట్‌లో ప్రపంచ వ్యవస్థాపక అభివృద్ధిపై ప్రధానంగా చర్చించనున్నారు.

# నేను శూద్రుడ్ని,నాకు స్వచ్ఛమైన హిందీ రాదు...

-మొదటి పేజి తరువాయి

దేశ ప్రగతిని జోక్ గా తీసుకుంటున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా వాదోపవాదాలు జరిగాయి. తెలంగాణ నుంచి వచ్చిన గౌరవ సభ్యుడు తక్కువస్థాయి హిందీలో మాట్లాడుతున్నాడని, అతడికి జవాబిచ్చేందుకు తాను కూడా తక్కువ స్థాయి హిందీలోనే మాట్లాడుతున్నానని నిర్మలా సీతారామన్ అన్నారు. ఈ వ్యాఖ్యలకు రేవంత్ రెడ్డి స్పందిస్తూ పైవిధంగా ఘాటుగా బదులిచ్చారు.
అంతేకాదు ఆమె తీరును ట్విట్టర్ వేదికగా ఖండించారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో మాట్లాడిన భాష చిచ్చుపెట్టేలా ఉందని, ఆమె వైఖరి విచారకరం అని రేవంత్ ఓ ట్వీట్ లో తెలిపారు. బ్రిటీష్ వారి మాదిరిగానే బీజేపీ కూడా ఎల్లప్పుడూ విభజించి పాలించే రాజకీయాలను అనుసరిస్తుందని విమర్శించారు. వారు దేశ ప్రజలను భాష, ఆహారం, కులం, మతం ఆధారంగా విభజించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు.

# మోడీ అండతో ఆదానీ, అంబానీలు లక్షల కోట్లు సంపాదించిన్రు

-మొదటి పేజి తరువాయి

హామీలన్నీ కేసీఆర్ నిలబెట్టుకోవాలని, రాజకీయ జోక్యం లేకుండా అర్హులందరికీ దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పక్కా ఇల్లు కట్టుకోవడానికి అర్హులైన వారికి 3 లక్షలు కాదు.. ఐదు లక్షలు ఇవ్వాలన్నారు. ఈ నెల 21న ప్రజాసమస్యలపై మండల తహశీల్దార్ల కార్యాలయాల ముందు ధర్నాలు చేస్తామని చాడ వెల్లడించారు.
మంత్రుల మీద, ఎమ్మెల్సీ కవిత మీద జరుగుతున్న దాడులన్నీ కక్షపూరితంగా జరుగుతున్నట్లు అనిపిస్తోందని చాడ వెంకట్ రెడ్డి అన్నారు. గవర్నర్ వ్యవస్థతో ప్రభుత్వాలను కేంద్రం ఇబ్బందులు పెడుతోందని అభిప్రాయపడ్డారు. గవర్నర్లు కేంద్రానికి ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారని చాడ ఆరోపించారు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని ఇప్పటికే రాజ్ భవన్ ముట్టడించామని తెలిపారు. ఈనెల 29న దేశవ్యాప్తంగా గవర్నర్ వ్యవస్థకు వ్యతిరేకంగా, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలన్న డిమాండ్ తో సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ల ముందు ధర్నా చేస్తామని చాడ తెలిపారు.
ఆదానీ, అంబానీ లాంటి వ్యాపారులు మోడీ అండతో లక్షల కోట్లు సంపాదించారని చాడ ఆరోపించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలతో ప్రతిపక్షాలనేతలపై దాడులు చేయిస్తున్నాన్నారు. ఒక్క బీజేపీ నేతలపై ఎందుకు ఈడీ, సీబీఐ దాడులు జరగడం లేదని ప్రశ్నించారు. బీజేపీలో చేరితో బారాఖూన్ మాఫీ అన్నట్లుగా మోడీ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రధాని మోడీ రాజ్యాంగాన్ని మార్చి అధ్యక్ష తరహా పాలన కోరుకుంటున్నాడని ఈ కుట్ర వెనుక ఆర్ఎస్ ఎస్ హస్తం ఉందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాడనికి అందరూ నడుం కట్టాలని చాడ సూచించారు. ఇక తెలంగాణకు బీజేపీ ఏం చేసిందో బండి సంజయ్, కిషన్ రెడ్డి చెప్పాలని చాడ డిమాండ్ చేశారు. మత పిచ్చిగాళ్లకు తెలంగాణలో స్థానం లేదన్నారు.

# మైత్రి మూవీ మేకర్స్‌పై ఐటీ దాడులు

-మొదటి పేజి తరువాయి

సంస్థ లావా దేవీల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలతో అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. దాదాపు 15 చోట్ల ఏక కాలంలో సోదాలు జరుపుతున్నారు. మైత్రి మూవీ మేకర్స్ ఇప్పటి వరకు సర్కారువారి పాట, శ్రీమంతుడు, పుష్ప, రంగస్థలం జనతా గ్యారేజ్ వంటి హిట్ చిత్రాలను నిర్మించింది. ఈ సంస్థ ఈ సంక్రాంతికి రెండు భారీ చిత్రాలను బరిలోకి దింపుతోంది. చిరంజీవి నటిస్తున్న ‘వాల్తేరు వీరయ్య’, బాలకృష్ణ నటిస్తున్న ‘వీరసింహా రెడ్డి’ సినిమాలను విడుదల చేస్తోంది. మరోవైపు పవన్ హీరోగా ‘ఉస్తాద్ భగత్ సింగ్’ చిత్రాన్ని నిర్మించేందుకు రెడీ అవుతోంది. ఇదిలావుంచితే, ఈ ఐటీ దాడులతో టాలీవుడ్ ఉలిక్కి పడింది.

## ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన వైఎస్ షర్మిల

వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయి ఇంటికి చేరుకున్నారు. తమ ప్రజా ప్రస్థానం పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ షర్మిల చేపట్టిన దీక్షను శనివారం అర్ధరాత్రి పోలీసులు భగ్నం చేశారు. ఆమె ఆరోగ్యం క్షీణించడంతో జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో చేర్పించారు. అప్పటి నుంచి షర్మిల చికిత్స తీసుకోగా.. సోమవారం ఉదయం ఆమె డిశ్చార్జ్ అయ్యారు. రెండు, మూడు వారాలు షర్మిలకు విశ్రాంతి అవసరమని వైదులు సూచించారు. ఈ నేపథ్యంలో ఆమె కొన్ని రోజులు ఇంట్లోనే విశ్రాంతి తీసుకోనున్నారని తెలుస్తోంది. కాగా, ఆసుపత్రిలో షర్మిలను ఆమె తల్లి విజయమ్మ పరామర్శించారు. అనంతరం ఆసుపత్రి బెడ్ నుంచి షర్మిల ఓ వీడియో విడుదల చేశారు. హైకోర్టు పాదయాత్ర చేసుకోమని అనుమతి నిచ్చినా, సీఎం కేసీఆర్ మాత్రం పోలీసు భుజాన తుపాకీ పెట్టి పాదయాత్రను టార్గెట్ చేశారని ఆరోపించారు. ‘వైఎస్ఆర్ బిడ్డను పంజరంలో పెట్టి బంధించాలనుకోవడం కేసీఆర్ తరం కాదు. ఎన్ని కుట్రలు చేసినా, నిర్బంధాలు సృష్టించినా వైఎస్సార్ సంక్షేమ పాలన ప్రజలకు అందించే వరకు ఈ పోరాటం ఆగదు’ అని స్పష్టం చేశారు.

## భారత్-చైనా సరిహద్దుల్లో మళ్లీ రాజుకున్న ఘర్షణలు...

-మొదటి పేజి తరువాయి

ప్రదేశ్ లోని తవాంగ్ సెక్టార్ లో చోటుచేసుకుంది. దీనిపై భారత్, చైనా రక్షణ వర్గాలు తీవ్రంగా స్పందించాయి. ఇరుదేశాల కమాండర్ల స్థాయిలో ఫ్లాగ్ మీటింగ్ ఏర్పాటు చేశాయి. సరిహద్దుల్లో శాంతి, సామరస్య పునరుద్ధరణకు చర్యలు చేపట్టాయి.

# రాహుల్ గాంధీ జోడో యాత్రకు ప్రియాంక మద్దతు



రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర దిగ్విజయంగా కొనసాగుతోంది. రాజస్థాన్ లో కొనసాగుతున్న రాహుల్ భారత్ జోడో యాత్రకు ప్రియాంక గాంధీ మద్దతు తెలిపారు. ఆమె భర్త రాబర్ట్ వాద్రా, వారి కుమార్తె మిరయా వాద్రాలో కలిసి ఆమె జోడో యాత్రలో పాల్గొన్నారు. జోడో యాత్రకు ఘన స్వాగతం పలికి.. రాహుల్ గాంధీతో కలిసి నడిచారు. ప్రజలు, అభిమానులకు అభివాదం తెలిపారు.

అంతకుముందు.. మహిళా సశక్తికరణ్ దివస్ సందర్భంగా రాహుల్ గాంధీ మహిళలతో కలిసి భారత్ జోడో యాత్రను కొనసాగించారు. రాజస్థాన్‌లోని సవాయ్ మాధోపూర్ జిల్లా పీపుల్వాడలో మహిళలతో కలిసి ఆయన నడిచారు. యాత్రలో మహిళా మద్దతుదారులు సాంప్రదాయ రాజస్థానీ దుస్తులు ధరించి, రాహుల్ గాంధీ సుదీర్ఘ జీవితానికి అంకితమైన జానపద పాటలను పాడారు. ఝులావర్, కోట, బుండి, సవాయి మాధోపూర్, దౌసా, అల్వార్ జిల్లాల మీదుగా రాహుల్ జోడో యాత్ర సాగనుంది. డిసెంబర్ 21న హర్యానాలో ప్రవేశించనుంది. సెప్టెంబర్ 7న తమిళనాడులోని కన్యాకుమారిలో మొదలైన రాహుల్ యాత్ర.. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌ల మీదుగా తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలను కవర్ చేసింది. ఇక 2023 ఫిబ్రవరి నెలతో జమ్మూకాశ్మీర్ చేరుకున్న తర్వాత రాహుల్ జోడో యాత్ర ముగియనుంది.

# ఉప్పల్ భగాయత్ లో క్రిస్టియన్, మైనార్టీ ఆత్మ గౌరవ భవన భూమి పూజ...

## కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మేయర్,చర్లపల్లి కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్...



**(ఉప్పల్ /శుభ తెలంగాణ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్,మైనార్టీ ల కోసం ఉప్పల్ భగాయత్ లో 70కోట్ల విలువ చేసే భూమి మరియు 10 కోట్ల మూలధనం కేటాయించిన సందర్భంగా సంక్షేమ శాఖల మంత్రి శ్రీ కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మ గౌరవ భవన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని,ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన హైదరాబాద్ నగర మాజీ మేయర్ శ్రీ రామ్మోహన్ చర్లపల్లి కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్. ఈ కార్యక్రమంలో మంత్రులు మహ్మద్ అలీ ,తలసాని శ్రీనివాస్ యాదవ్ ,చామకూర మల్లారెడ్డి ,ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ,ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావు ,స్టీఫెన్ సన్ ,చైర్మన్ లు దామోదర్ గుప్తా మేడే రాజీవ్ సాగర ఉప్పల్ నియోజకవర్గ కార్పొరేటర్లు స్వర్ణ రాజ్ బన్నాల గీత ప్రవీణ్ మాజీ కార్పొరేటర్లు గోళ్లురి అంజయ్య మేకల హన్మంతు రెడ్డి గంధం జ్యోత్స్న నాగేశ్వర్ రావు,గొపు సదానంద్ మేకల హనుమంత్ రెడ్డి క్రైస్తవ మత పెద్దలు,బిషప్ లు,పాస్టర్లు, క్రైస్తవ సోదర సోదరీమణులు,చర్లపల్లి డివిజన్ నాయకులు విద్యాసాగర్,కనక రాజ్,శివ కుమార్ గౌడ్,రాజేశ్వర్ రెడ్డి,శ్రీకాంత్ యాదవ్,శ్రీకాంత్ రెడ్డి,రాఘవ రెడ్డి, హరినాథ్,ధనుంజయ గౌడ్,శ్రీనివాస్, భాను,కనకయ్య,రామకృష్ణ,బల్ రాజ్, శేఖర్ నాయక్,గణేష్ గౌడ్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి పాస్టర్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్ నిర్వహణ....

**(చర్లపల్లి/శుభ తెలంగాణ)**చర్లపల్లి పాస్టర్ ఫెలోషిప్ వారు గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్ బెరక ప్రేయర్ హౌస్ ను చిన్నచిర్లపల్లి లో నిర్వహించారు.ఈ సెలబ్రేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బండారి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,హాజరయ్యారు.అలాగే స్థానిక నాయకులు,క్రైస్తవ సోదరులు చర్లపల్లి పాస్టర్ ఫెలోషిప్ ఫ్యామిలీ గ్రాండ్ క్రిస్మస్ ప్రోగ్రాముకు వచ్చి పాస్టర్ల చేత ఆశీర్వాదము పొందారు.సందర్భంగా పాస్టర్ ఫెలోషిప్ ఫ్యామిలీస్ బి ఎల్ ఆర్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న పనులను కు బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.వాక్యోపదేశము బిషప్ డాక్టర్ విల్సన్ సింగం,సిపిఫ్ ఫౌండర్ జనరల్ సెక్రెటరీ బి.వి పాల్ ప్రెసిడెంట్ కె ఫిలిం కె ప్రభాకర్ ,మాణిక్యాలరావు,జై.పాల్,చిట్టిబాబు మరియు చర్లపల్లి డివిజన్ లో ఉన్న దాదాపు 200 మంది పాస్టర్స్ మరియు ఫ్యామిలీస్ కలిసి క్రిస్మస్
సంబరాలు అంబరాన్ని అంటే విధంగా సంతోషించి ఆనందించారు ఏసుక్రీస్తు ప్రభు యొక్క జన్మదిన వేడుకను సంతోషంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బి ఎల్ ఆర్ ట్రస్ట్ సభ్యులు నేమూరి మహేష్ గౌడ్,నరసింహ,ఇంద్రయ్య,బాబు మరియు జంపాల్ రెడ్డి లు పాల్గొన్నారు.



# సందల్ షరీఫ్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే...

**(కుత్బుల్లాపూర్/శుభ తెలంగాణ)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ హజ్రత్ జిందా షా మదర్ ర.ఆ.చిల్లా దర్గా, హెచ్ఎంటి ఉర్సే షరీఫ్ జిందా షా మదర్ దర్గా వద్ద నిర్వహించిన సందల్ షరీఫ్ వేడుకల్లో సోమవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిమ్ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ గ్రీవెన్స్ డే లోని 10 ఫిర్యాదులు

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ తెలిపినారు నేటి కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా 10 ఫిర్యాదులు వచ్చాయని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ తెలిపినారు. ప్రతి ఫిర్యాదుదారితో మాట్లాడి సమస్యల తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసినారు. సమస్యలపై త్వరగా చర్యలు తీసుకుని బరోసా కల్పించాలి అన్నారు. ప్రజలు సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి అని కోరినారు దళారులను నమ్మి మోసపోవద్దు ఉద్యోగాలు ఇప్పిస్తామని అని చెప్పే వారి మాయ మాటలు నమ్మొద్దు ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ పోలీస్ కానిస్టబుల్ ఎస్సై ఉద్యోగ నియామకాల దేహదారుఢ్య పరీక్షలు జరుగుతున్న విషయం తెలిసినదే, తెలంగాణ రాష్ట్ర పోలీసు నియామక బోర్డు పర్యవేక్షణలో నియామకాలు పారదర్శకంగా జరుగుతున్నాయి అన్నారు నిరుద్యోగుల అమాయకత్వాన్ని అవకాశంగా మార్చుకొని ఉద్యోగాలు ఇప్పిస్తామని కొంతమంది వ్యక్తులు మోసాలకు పాల్పడే అవకాశం ఉన్నది అని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ తెలిపినారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో విడుదల చేస్తున్న నోటిఫికేషన్ల ఆధారంగా కొంతమంది వ్యక్తులు మాయమాటలు చెబుతూ ఉద్యోగాలు ఇప్పిస్తామని యువతను తప్పుదోవ పట్టించి, వారి వద్ద నుండి భారీ మొత్తంలో నగదును వసూలు చేసి మోసాలకు పాల్పడే అవకాశం ఉన్నది, కావున ఇలాంటి వారి మాయమాటలు నమ్మి డబ్బులు కట్టి ఎవ్వరూ మోసపోవద్దు అన్నారు. డబ్బులు కడితే ఉద్యోగాలు రావు, కష్టపడి చదువుకొని నోటిఫికేషన్ల నియమావళి ప్రకారం అర్హతలు సాధించి ఉద్యోగాలు సాధించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. మాయమాటలు చెప్పి ఉద్యోగాలు ఇప్పిస్తాం అని ఎవరైనా వస్తే ఆలాంటి వారి సమాచారం అందించాలి అని ఎస్పీ అన్నారు. పోలీసుల స్వాధీనంలో ఉన్న నిరుపయోగమైన వాహనాల బహిరంగ వేలం. వివిధ కేసులు, రోడ్డు ప్రమాదాల్లో పోలీసు స్వాధీనం చేసుకొని వాహన యజమానులు తీసుకెళ్లకుండా చాలా సంవత్సరాలుగా పోలీసు స్వాధీనంలో నిరుపయోగంగా ఉన్న 485 వాహనాలను రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు, పోలీస్ స్టేషన్ నిర్వహణ, 5%వా% అమలు చేయడం లో బాగంగా బహిరంగ వేలం ద్వారా అమ్మకానికి పెట్టడం జరిగినదని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపినారు. ఈనెల 14వ తేదిన ఉదయం 11:00 గంటలకు సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఈ బహిరంగ వేళమును నిర్వహించడం జరుగుతుందని వ్యాపారులు ఎవరైనా బహిరంగ వేలం నందు పాల్గొనదలచిన వారు సంబంధిత తేదిలో జిల్లా పోలీస్ కార్యాలయం నందు జరుగుతున్న వేలంలో పాల్గొని వాహనాలను కొనుగోలు చేయవచ్చునని ఎస్పీ అన్నారు.

# గైర్హాజర్ ఉద్యోగులకు కౌన్సిలింగ్




మందమర్రి ఏరియా లోని సి .ఈ. ఆర్ క్లబ్ లో గైర్హాజర్ ఉద్యోగులకు సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందమరి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు లక్ష్మీ శ్రీనివాస్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందమర్రి ఏరియాలోని గనులు డిపార్ట్మెంట్లలో ఈ. సంవత్సరం(2022) జనవరి నుండి నవంబర్ వరకు మొత్తం 210 మంది గైరాజర్ ఉద్యోగులుండగా కౌన్సిలింగ్ కు 102 మంది ఉద్యోగులు హాజరయ్యారని వీరికి చివరి అవకాశంగా రానున్న మూడు నెలలు నెలకు 20 మాస్టర్లు చేయాల్సి ఉంటుందని లేనిపక్షంలో ఉద్యోగం నుండి తొలగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే పూర్వం లాగా అండర్ గ్రౌండ్ గనులలో కోల్ ఫిల్లింగ్ లేదని అధునాతన యంత్రాలతో బొగ్గు వెలికి తీసి సింగరేణి సంస్థ ముందుకు సాగుతుందని మ్యాన్ రైడింగ్ సిస్టం తో ఉద్యోగులను పని స్థలాలకు చేర్చే చక్కటి అవకాశం ఉందని ఇంత చక్కటి అవకాశాలు ఉన్న ఉద్యోగులు నాగాలు చేయడం చాలా బాధాకరమన్నారు. ఎంత చదువుకున్న ఉద్యోగం దొరకడం కష్టంగా ఉన్న ఈ రోజుల్లో సింగరేణిలో ఉద్యోగం దొరకడం చాలా అదృష్టం అని అన్నారు సంస్థ ఇచ్చిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీపై ఆధారపడ్డ తల్లిదండ్రులను భార్యా పిల్లలను సంతోషంగా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ బీ జీ కే ఎస్ ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్, ఏ ఐ టీ యూ సీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఎస్ .ఓ .టు జి .ఎం కృష్ణారావు, కే కే గ్రూప్ ఏజెంట్ రాందాసు, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ విజయ్ కుమార్, కె ఎస్ పి టి గ్రూపు ఏజెంట్ రాజేందర్, పర్సనల్ డిపార్ట్మెంట్ హెచ్ .ఓ .డి శ్యాంసుందర్, సీనియర్. పి.ఓ విశ్రాంత్ కుమార్ మరియు అన్ని గనుల సంక్షేమ అధికారులు సేవ ఫ్యాకల్టీ మెంబర్లు తదితరులుపాల్గొన్నారు.

# నేడు మందమర్రిలో విద్యుత్ సరఫరా కు అంతరాయం




మందమర్రి నేషనల్ హై వే పనులు జరుగుతున్న దృష్ట్యా, కొత్తగా విద్యుత్ స్తంభములు వేస్తున్నందున నేడు అనగా 13 వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు సి ఎస్ పి రోడ్, అంగడి బజార్, యాపల్, టిడిపి జెండా గద్దె ,జిఎం ఆఫీస్, కేకే 2, టోల్ ప్లాజా రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు మందమర్రి ఏ ఈ మల్లేశం సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఇందుకు వినియోగదారులు సహకరించగలరని ఆయన కోరారు.

# తంప్లూర్ గ్రామపంచాయతీ అభివృద్ధి కృషి

- **తంప్లూర్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రణాళికలే ముఖ్యమని సర్పంచ్ ఆకుల సంగయ్య. అన్నారు**





**మెదక్ జిల్లా :** తంప్లూర్ గ్రామంలోని సర్పంచ్ ఆకుల సంగయ్య మాట్లాడుతూ సిసి రోడ్ల నిర్మాణం అంతేకాకుండా మురికి కాలువ నిర్మాణం చేపట్టారు గ్రామ సర్పంచ్ సంగయ్య మాట్లాడుతూ గ్రామం అనేక ఇబ్బందుల పాలవుతుందని మురికి కాల్వలు చేపట్టారు మురికి కాలువ నిర్మాణం మంచినీటి ట్యాంక్ నుండి కొండ నారాయణ ఇంటి వరకు మురికి కాలువను నిర్మించడం జరిగింది ఇంతకుముందు అనేక ఇబ్బందుల పాలవుతున్న ప్రజలు గ్రామ సర్పంచ్ వెంటనే తెలుసుకొని సుమారుగా 276. మీటర్స్ దూరంగా కాలువను నిర్మించడం జరిగింది అంతేకాకుండా గ్రామ మసీదు ముంగట సిసి రోడ్ నిర్మాణం మంచినీటి ట్యాంక్ నుండి సీసీ రోడ్డు నిర్మించడం జరుగుతుంది అంతేకాకుండా గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే తెలుసుకొని పరిష్కరిస్తామని తెలిపారు
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల సంగయ్య. ఎంపిటిసి బూడల భూమయ్య గ్రామ ఉపసర్పంచ్ ఖలీల్ ఈ గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు..

## గ్రామాల చరిత్రను వెలికితీయాలి..

- 'మన ఊరు-మనచరిత్ర'
- రంగారెడ్డి జిల్లా ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ డాక్టర్ చింతల రాకేష్ భవాని



**ఎల్బీనగర్** :గామ చరిత్రను విద్యార్థులు వెలికి తీసేం దుకు కృషి చేయాలని తద్వారా భావితరాలకు చరిత్ర అందించిన వారు అవుతారని 'మన ఊరు-మనచరిత్ర' ప్రాజెక్ట్ రంగారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్ ,కవి ,రచయిత, గాయకులు డాక్టర్ చింతల రాకేశ్ భవాని పేర్కొన్నారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నంలో 'మనఊరు – మనచరిత్ర'పై నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఊరికి గొప్ప చరిత్ర ఉంటుందని, చారిత్రక నేపథ్యం,ఆచార వ్యవహారాలు, మత సామరస్యం,చేతివృత్తుల ప్రత్యేకత ఇలా ఒక్కో ఊరిపై ఒక పుస్తకం రాయవచ్చని తెలిపారు. తమ గ్రామానికి సంబంధించిన రాజకీయ, ఆర్థిక,సామాజిక,మత, సాంస్కృతిక అంశాల చరిత్రపై పరిశోదన చేసి వారు గుర్తించిన చరిత్రను ప్రాజెక్టుగా తయారు చేసి అందరికీ తెలియజేయాలన్నారు. చరిత్రను వెలికి తీసిన విద్యార్థులకు మంచి గుర్తింపుతో పాటు ఫైనల్ ఇయర్లో ప్రాజెక్ట్ స్థానంలో పరిగణనలోకి తీసుకుంటుదని చెప్పారు. అనంతరం విద్యార్థులకు చరిత్ర, ఆలయాలు, ప్రాచీన కట్టడాలు, భౌగోళిక స్వరూపం, ఆర్థిక సామాజిక, సాంస్కృతిక, రాజకీయ పరిస్థితులపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ డా.ప్రభు, కళాశాల కోఆర్డినేటర్ డా.వెంకటలక్ష్మి, గోపాల కృష్ణమూర్తి , డా.నాగోజి , అనితారాణి ,శ్రీను రాథోడ్,విజయలక్ష్మి డాక్టర్ పద్మజ, డాక్టర్ సుధ, నీలిమ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిరోల్ మండలంలో కి.శే.వెంకటమ్మ కుటుంబానికి పరామర్శించిన. బిజెపి ఇన్చార్జి లక్ష్మణ్ నాయక్.



మహబూబాబాద్ జిల్లా సిరోల్ మండల కేంద్రంలో ఇటివల స్వర్గస్తులైన మాజీ ఎమ్మెల్సీ వెంకట్ రెడ్డి సతీమణి కి.శే.వెంకటమ్మ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన డోర్నకల్ నియోజవర్గం బిజెపి పార్టీ ఇంచార్జ్ గుగులోత్ లక్ష్మణ్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ వెంకట్ రెడ్డి , వారి కుటుంబ సభ్యులను లక్ష్మణ్ నాయక్ పరామర్శించారు. వారిని ఓదార్చారు. తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వద్దిరాజి రామచంద్ర రావు, పాలకుర్తి నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము, సీరోల్ మండల బిజెపి అధ్యక్షులు వెంకటేష్, బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వృద్ధాశ్రమానికి నిత్యావసరాల పంపిణీ.




**మేడ్చల్ జిల్లా** : నరీనాసాంస్కృతిక కళా కేంద్రం (ఫిరోజ్ గూడ) ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ లో ఆదర్శ ఓల్డ్ ఏజ్ హోం లో ఆశ్రమ వృద్ధుల కోసం ఎన్ ఎం థామస్ (చైర్మన్) ఆధ్వర్యంలో వృద్ధులకు నిత్యావసరాలు మరియు 10 మంచాలు మరియు 10 దిండ్లు ఒక 43 ఇంచుల కలర్ టీవీ, ఒక వెయిట్ గ్రైండర్ వితరణ చేయడం జరిగింది. వీటి ఖర్చు దాదాపు ఒక లక్ష యాభై వేలు ఇట్టి వస్తువులను ఆదర్శ ఓల్డ్ ఏజ్ హోమ్ చైర్మన్ వై బాల్ రెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ ఏజ్ ఓం సిబ్బంది మరియు వృద్ధులు మరియు నరీనా కళా కేంద్ర సిబ్బంది టి పద్మనాభం, కె.వి ఉన్నికృష్ణ , ఎమ్మెస్ సంతోష్, ఎన్ రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే...

బచ్చన్నపేట మండలంలోని కేశిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బైరగొని సంతోష్ – స్వాతి నూతన వధూవరులను జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆశీర్వదించారు. నిండు నూరేళ్లతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఆయన వెంట రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బోడిగం చంద్రారెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాపర్తి హరిప్రసాద్, నాయకులు గుర్రపు బాలరాజు, యదండ్ల విజయ భాస్కర్, నీల బాపిరాజు, దామోదర్, గుంటిపల్లి సతీష్, చల్ల అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ నవ్య ఫౌండేషన్ 11వ వార్షికోత్సవం







- మహిళా సాధికారతే నవ్య ఫౌండేషన్ లక్ష్యం
- చైర్మన్ మడుపు శ్రీ రమ్య వేణు గోపాల్

**ఇబ్రాహీంపట్నం** :పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే తమ నవ్య ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ చైర్మన్ మడుపు శ్రీ రమ్య వేణుగోపాల్ అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్లో సోమవారం నవ్య ఫౌండేషన్ 11వ వార్షికోత్సవ వేడుకలు ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మడుపు వేణు గోపాల్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో మొదట కుమార్ జనపాద బృందం, ఆధ్వర్యంలో పాటలుపాడి వినిపించారు. చిన్నారుల నృత్య ప్రదర్శన అందర్నీ అలరించాయి. దివ్యంగులు అద్భుతమైన గానం చేత వీక్షకులను ఉర్రూతలు ఉగించారు.ముఖ్యఅతిథిగా ఐఎన్ టియూసి రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పి కృపేష్ మాట్లాడుతూ నవ్య ఫౌండేషన్ సేవా కార్యక్రమాల పట్ల తను నిజంగా గర్వపడుతున్నాని,పేద ప్రజల అభ్యున్నతి కోసం అనునిత్యం పాటుపడుతూ స్వంత ఖర్చులతో పలువురికి సహాయ పడుతూన్నారని,ఎల్లపుడు ఫౌండేషన్ కు అండగా ఉంటామన్నారు.ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ గత దశాబ్దకాలంగా దాదాపు వెయ్యిమందికి పైగా నిరుద్యోగులకు ఉపాధి కల్పించామని,అనేక రంగాల్లో యువతకు,మహిళలకు




చేతివృతుల్లో కంప్యూటర్ కోర్సుల్లో కుట్టుమిషన్ శిక్షణలో శిక్షణనిచ్చి ఉపాధి చూపించడం స్వయం ఉపాధికి ప్రోత్సాహించడం జరిగిందన్నారు. ఎల్లప్పుడు యువతకు, మహిళలు, పేదల అభివృద్ధి కొరకే ఫౌండేషన్ ముందుంటుందాన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి,ఎస్ఐ నాగేందర్ నాయకులు బూడిద నర్సింహ్మా రెడ్డి,లయన్ కె వి రమేష్ రాజు,కసరమోని మల్లేష్,ముత్యాల రాజశేఖర్, జెలమోని రవీందర్,తాళ్ల మహేష్ గౌడ్,టేకుల రాంరెడ్డి,గోపిగౌడ్, మహేందర్,కర్నె అరవింద్ ఎంపీటీసీ జయనందం, కౌన్సిలర్ నీలం శ్వేత భాను,తిరుమలేష్, నల్గొండ జిల్లా చింతపల్లి మండలం గొల్లపల్లి మాజీ సర్పంచ్ ఆలంపల్లి వెంకటయ్య, ఆర్గనైజర్ వి కృష్ణ,ఫౌండేషన్ సభ్యులు మాజీ ఎంపీటీసీ నవ్య ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీ ప్రియ, డైరెక్టర్ పంతంగి మాధవి తదితరులు పాల్గొన్నారు.








## దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయం అధ్యక్షుడు మంగళ పెల్లి హుస్సేన్

**వృద్ధులకు సహాయం చేయడానికి ముందుకు రావాలి పెద్ద వంగర మండల ప్రెసిడెంట్ కుమ్మరి రామూర్తి**



పెద్దవంగర మండలం వడ్డేకొత్తపల్లి గ్రామంలో మండల జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం పెద్ద వంగర మండలం చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫౌండర్ అండ్ చైర్మన్ మంగళంపల్లి హుస్సేన్, పాల్గొని వారికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది, అనంతరం వారు మాట్లాడుతూ దుప్పట్లు పంపిణీ చేయడం వృద్ధులకు సహాయం చేయడము అభినందనీయమని అన్నారు, రోజురోజుకీ చలి తీవ్రత పెరుగుతున్న కొద్దీఅనేకమంది వృద్ధులు మరణిస్తున్నారని అలాంటి సమయంలో వారికి అండగా దుప్పట్లు పంపిణీ చేయడం హర్షానీయమని అన్నారు,ఈ కార్యక్రమంలోరాష్ట్ర సెక్రెటరీ మాచర్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, పెద్దవంగర ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుల్లపల్లి సదానందం, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

## సమాజంలో ప్రతి ఒక్కరు పేదలకు సహాయం చేయడానికి మంచి స్వభావంతో దాతలు ముందుకు రావాలి

- MPPఈదురు రాజేశ్వరి పెద్దవంగర .

ఈరోజు చిట్యాల గ్రామంలో పోలేపాక పరమేష్-స్వప్న దంపతుల సహకారంతో పేద వృద్దులకు దుపట్లను BRS మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య గారితో కలిసి పంపిణి చేయడం జరిగిందని తెలిపారు.తరువాత మాట్లాడుతూ రోజు రోజుకి చలి తీవ్రత పెరుగుతున్నడం వలన ఆ చలికి అనేక మంది వృద్దులు సమాజంలో మరణించడం జరుగుతుందని తెలిపారు.అలాంటి సమయంలో వారికి దాతలు మానవసేవ భావంతొ ముందుకు వచ్చి దుప్పట్లు పంపిణి చేయడం ఆనందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శి R. రాజు, BRS గ్రామ పార్టీ అధ్యక్షులు కొల్లూరి రమేష్, ఉపాధ్యక్షులు మొగులగాని హరీష్, మాజీ వార్డు సభ్యులు రాపోలు సుదర్శన్, ఈదురు వెంకన్న, ఈదురు రాంచంద్రు, ఈదురు మల్లమ్మ, ఈదురు రాములు,ఈదురు లచ్చమ్మ, యూత్ అధ్యక్షులు దేశెట్టి మహేష్, యూత్ ప్రధాన కార్యదర్శి ఎల్తూరి మహేష్, గ్రామ sc సెల్ అధ్యక్షులు ఈదురు సోమయ్య, అంబేద్కర్ సంఘం యూత్ నాయకులు ఈదురు సతీష్, ఈదురు యాకయ్య, ఈదురు మధు, ఈదురు అశోక్, BRS దళిత నాయకులు ఈదురు ఐలయ్య, ఈదురు చిన్న ఎల్లయ్య, ఈదురు బిక్షం, ఈదురు రాంచంద్రు, ఈదురు అబ్బయ్య,ఈదురు వీరాసోములు, మహిళాలు ఈదురు యాకమ్మ, ఈదురు నాంచారి, ఈదురు ఎల్లమ్మ, ఈదురు మూత్తిలింగమ్మ, మురగుండ్ల చైతన్య తదితరులు పాల్గొన్నారు..

## గ్రామీణ ప్రాంత విద్యార్థులు వైద్య విద్యను అందుపుచ్చుకోవాలి



గ్రామీణ ప్రాంత విద్యార్థులు వైద్య విద్యను అందిపుచ్చుకోవాలని పూర్వ విద్యార్థులు అభిప్రాయపడ్డారు.1998 -99 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఎంబీబీఎస్ ర్యాంకు సాధించి వైద్య విద్యను అభ్యసిస్తున్న అనుమాండ్ల సోమిరెడ్డి కుమారుడు సాయి రెడ్డి, స్వప్న రామ్మోహన్ రెడ్డి కుమార్తె మనురోహిత రెడ్డిని సోమవారం మండలంలోని చర్లపాలెం గ్రామంలో సత్కరించారు.మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించేందుకు ఎంబిబిఎస్ విద్యను అభ్యసిస్తున్న పల్లె ప్రాంత విద్యార్థులు ముందుకు రావాలని కోరారు. ప్రజల ప్రాణాలను కాపాడే వైద్య విద్యకు సమాజంలో ఎంతో గుర్తింపు ఉందని, ధనార్జనకు ప్రాముఖ్యతను ఇవ్వకుండా సకాలంలో చికిత్స అందించేందుకు వైద్యులు పాటుపడాలని కోరారు. మారుమూల గ్రామాల నుంచి విద్యార్థులు నీట్,ఎంసెట్ ర్యాంకులు సాధించి వైద్య విద్యకు అర్హత సాధించడం ఆహ్వానించ దగిందన్నారు.తొర్రూరు మండలం నుంచి అనేకమంది పేద విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించడం గర్వకారణం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, పెద్దవంగర కానిస్టేబుల్ మద్దెల సుధాకర్, చెవుల రవీందర్,గొడిశాల నవీన్, పులుగుజ్జ రామచంద్రు, హరికిషన్, మహిపాల్ రెడ్డి,బిక్షం తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com